


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం 22 ఫిబ్రవరి 2026


## కక్ష సాధింపు ...
# రాజకీయాల కలకలం

**కొండాపూర్ మేజర్ న్యూస్**

మండల పరిధిలోని కొన్ని గ్రామపంచాయతీలలో కక్ష సాధింపు రాజకీయాలు ప్రారంభమయ్యాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులు తమకు అనుకూలంగా లేని మాజీ ప్రజా ప్రతినిధులు, గతంలో పాలించిన వారిపై లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారని గ్రామాల్లో చర్చ జరుగుతోంది.



అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇబ్బందులు

తమకు అనుకూలంగా లేని వ్యక్తులు ఎక్కడ వ్యాపారం చేస్తున్నారు? వారి వివరాలు సేకరించి ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

బిల్లులు నిలిపివేత పనులకు అడ్డంకులు

"మా మాట వినాలి" అంటూ హెచ్చరికలు

గ్రామపంచాయతీ పరిధిలో పనులు చేసినా బిల్లులు ఇవ్వబోమని స్పష్టం చేస్తున్నారనే ప్రచారం ఉంది. గతంలో జరిగిన నిర్మాణాలకు అనుమతులు, అనుమతులకు మించి నిర్మాణాలపై నోటీసులు ఇస్తూ ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

"మా మాట వింటే ఇబ్బంది లేదు, లేకపోతే ఇబ్బందులు తప్పవు" అని హెచ్చరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి

తీర్మానాలు లేకుండా పనులు?

సర్పంచ్ ఉపసర్పంచ్

మిగతా 2 లో..

## గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి..**

పల్లెల సర్వతోముఖాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా సర్పంచులు అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యపిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో నిర్వహించిన ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా శనివారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణలో పొందిన అవగాహనను గ్రామాల అభివృద్ధికి

మిగతా 2 లో..

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా

## ప్రజా భద్రత,సంక్షేమమే నా ధ్యేయం

## ప్రభుత్వం బిఆర్ఎస్ కార్యకర్తలను ఇలాగే వేదిస్తే చూస్తూ ఊరుకోం




2 లో..

## ఆందోల్ లో ఉపాధి కల్పించడమే లక్ష్యంగా
# పరిశ్రమలు ఏర్పాటు కు కృషి

### విద్య, వైద్య రంగాల్లో అందోల్ ముందు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర

**అందోల్ మేజర్ న్యూస్ :**

మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం జోగిపేట పట్టణ శివారులోని నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఆర్ డి డిస్టలరీ ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆందోల్ నియోజక వర్గాన్ని ఎడ్యుకేషనల్, హెల్త్ హబ్ గా తీర్చిదిద్దామన్నారు. సింగూర్ ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలో 40 వేల ఎకరాల ఆయకట్టకు సాగునీరు అందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో మరో లక్ష ఎకరాల ఆయకట్టకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. అలాగే, నిరుద్యోగులకు ఆర్ ఆర్ డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల యాజమాన్యాన్ని అభినందించారు. పరిశ్రమలోని అన్ని విభాగాలను



మిగతా 2 లో..

## చనిపోతున్నా.. బిడ్డ..
# క్షేమంగా ఉండండి..

### కూతురికి వీడియో కాల్ చేస్తూ..
### మంజీరా నదిలో దూకి ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య..



2 లో..

## కక్ష సాధింపు ...

# రాజకీయాల కలకలం

(మొదటి పేజీ తరువాయి..)

పై విమర్శలు

కొన్ని గ్రామాల్లో సర్పంచ్, ఉపసర్పంచ్ కలిసి వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వకుండా పనులు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. గ్రామ సభ తీర్మానాలు లేకుండానే పనులు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.మరికొన్ని గ్రామాల్లో ఉపసర్పంచ్ పెత్తనం కొనసాగుతోందని సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ప్రశ్నిస్తే కేసుల బెదిరింపులు?**

అధికార పార్టీ నేతలపై ఆరోపణలు తమను ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టించేందుకైనా వెనుకాడమని కొంతమంది అధికార పార్టీ ప్రజాప్రతినిధులు హెచ్చరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.“ఎన్నికల్లో బాగా ఖర్చు పెట్టాం మా డబ్బు మాకు రావాలి కదా” అని చెప్పుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**హామీలు ఎక్కడ? ప్రమాణాలు ఎక్కడ?**

పారదర్శక పాలనకు విరుద్ధంగా వ్యవహారం ఎన్నికల సమయంలో పారదర్శక పాలన అందిస్తామని, ఒక్క రూపాయి కూడా అవినీతి చేయమని, రాజ్యాంగానికి లోబడి పనిచేస్తామని ప్రమాణం చేసిన ప్రజాప్రతినిధులు ఇప్పుడు ఆ హామీలను పక్కనబెట్టి స్వలాభం కోసం అక్రమాలను ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

**నిబంధనల ప్రకారం పాలన సాగాలి**

ఈ ఆరోపణలన్నింటిపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు నిబంధనలకు లోబడి, రాజ్యాంగబద్ధంగా ప్రజల కోసం పనిచేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో అధికారమంటే బాధ్యతడ కక్ష సాధింపుకాదు అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది

## ప్రభుత్వం బిఆర్ఎస్ కార్యకర్తలను ఇలాగే వేదిస్తే చూస్తూ ఊరుకోం

(మొదటి పేజీ తరువాయి..)

సంగారెడ్డి జైలులో అక్రమ కేసులతో అరెస్టు చేసిన మెదక్ బీఆర్ఎస్ కార్యకర్తలను మాజీ మంత్రి టీ. హరీష్ రావు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన వెంట సంగారెడ్డి స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు , మాజీ ఎమ్మెల్యేలు పద్మ దేవేందర్ రెడ్డి శశిధర్ రెడ్డి ఉన్నారు. ..జైలులో కార్యకర్తల ఆరోగ్య పరిస్థితి, కేసుల వివరాలు తెలుసుకొని వారికి ధైర్యం చెప్పి భరోసా కల్పించారు.అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు గారు మీడియాతో మాట్లాడారు. ...ాజీ మంత్రి టీ. హరీష్ రావు కామెంట్స్ సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అక్రమంగా కేసులు పెట్టిన 13 మంది బీఆర్ఎస్ కార్యకర్తలను కంది సెంట్రల్ జైలులో పరామర్శించామని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు.అక్రమ కేసులు పెట్టి ఎన్నికల్లో అక్రమంగా గెలవాలనే కుట్రను కాంగ్రెస్ ప్రభుత్వం పన్నిందని ఆయన ఆరోపించారు. మెదక్‌లో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ పార్టీ ఒక వార్డు ఎక్కువగా గెలిచిందని గుర్తుచేశారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా మెదక్‌లో ఒక వార్డుకు నాలుగు కార్ల కన్వాయ్‌తో ఎమ్మెల్యే ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. ముస్లిం మహిళలపై దాడి జరిగితే స్పందించిన వారిపై కేసులు పెట్టడం సరైనదా అని అన్నారు.పోలీసులు దగ్గర ఉండగానే అర్ధరాత్రి డబ్బుల పంపిణీ జరిగిందని ఆరోపిస్తూ, కేసులు పెట్టాల్సింది కాంగ్రెస్ నేతలపై, సంబంధిత ఎమ్మెల్యేపై కాదా అని ప్రశ్నించారు.ఎస్సీ నాయకులపై ఎస్సీ/ఎస్టీ కేసులు నమోదు చేయడం దురుద్దేశపూరిత చర్య అని అన్నారు. పోలీసులు ఇష్టారాజ్యంగా అరెస్టులు చేస్తే రేపు సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి కన్వాయ్‌తో వచ్చిన ఎమ్మెల్యేపై ఎందుకు కేసులు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కారు కార్యకర్తపై నుంచి వెళ్లిందని ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించలేదని, దరఖాస్తులు కూడా స్వీకరించడం లేదని అన్నారు.జిల్లా ఎస్పీతో మాట్లాడిన ఆధారాలు ఉన్నా కేసులు నమోదు చేయడం లేదని, దీనిపై డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.“కాకి బుక్ ఉందని కథలు చెబుతున్నారు. డ్యూటీలో ఉన్న పోలీసులను దూషించినా కేసులు పెట్టరా? ఆ కాకి బుక్ కాంగ్రెస్ పార్టీకి చుట్టంలా మారిందా?” అని విమర్శించారు.అఖిల్ అనే కార్యకర్త పోలింగ్ బూత్‌లోకి వెళ్లి బీఆర్ఎస్ ఏజెంట్‌ను చంపేస్తానని బెదిరించినా కేసులు లేవని ఆరోపించారు.రాష్ట్రంలో జరుగుతున్న దౌర్జన్యాలు రాహుల్ గాంధీకి కనిపించడం లేదా? రాష్ట్రంలో రాజ్యాంగాన్ని కూని చేస్తే కనిపించడం లేదా? అని ప్రశ్నించారు.ప్రతిపక్షంగా ఉండి మున్సిపల్ ఎన్నికల్లో అద్భుత మెజారిటీ సాధించామని, బీఆర్ఎస్‌కు అధికారం ఉన్న కొన్ని మున్సిపాలిటీలలో చైర్మన్ ఎన్నికలు నిర్వహించడం లేదని ఆరోపించారు. అక్రమంగా కొన్ని చోట్ల చైర్మన్లు చేసుకున్నారని విమర్శించారు.వెంటనే రైతు బంధు విడుదల చేయాలని, లేకపోతే ప్రజల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.పోలీసులు ప్రభుత్వ ప్రైవేట్ సైన్యంలా వ్యవహరిస్తున్నారని, గుండా పాలన నడుస్తోందా అని ప్రశ్నించారు. బీజేపీ, కాంగ్రెస్ నేతలపై కేసులు పెట్టే ధైర్యం లేక బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టి వికృత ఆనందం పొందుతున్నారని విమర్శించారు.“రేపు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సి వస్తుంది. ఎవ్వరిని వదిలేది లేదు. ప్రతి విషయం డైరీలో నమోదు చేస్తున్నాం. పోలీసుల వ్యవహారంపై అసెంబ్లీలో చర్చిస్తాం” అని స్పష్టం చేశారు.చట్టాన్ని అతిక్రమించిన వారిని శిక్షించాలే తప్ప, రాజకీయ వేధింపులు చేయడం ప్రజాస్వామ్యానికి హానికరమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.

## చనిపోతున్నా.. బిడ్డ.. క్షేమంగా ఉండండి..



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

బిడ్డ నేను చనిపోతున్నా.. మీరందరు క్షేమంగా ఉండండి అంటూ ఓ తండ్రి తన కూతురుకు వీడియో కాల్ చేసి మంజీరా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం చాల్కి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి హద్నూర్ ఎస్ఐ సుజిత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఝరాసంగం మండలం కుప్పానగర్ గ్రామానికి చెందిన పాపన్న(42) అనే వ్యక్తి గత కొంత కాలంగా నారాయణ ఖేడ్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ఇంట్లో ఏం జరిగిందో ఏమో కాని తన ద్విచక్ర వాహనంపై న్యాల్కల్ మండలం చాల్కి గ్రామ సమీపంలో గల ఎన్ఏపి ట్యాంకు (మంజీరా నది) వద్దకు వచ్చి తన కూతురైన స్వాతికి వీడియో కాల్ చేసి అమ్మా.. నేను చనిపోతున్నా.. తమ్ముడు.. నీవు జాగ్రత్తంగా ఉండండి అంటూ ఫోన్ కట్ చేశారు. దీంతో వెంటనే కూతురు స్వాతి, కుమారుడు హర్షతోపాటు బంధువులు, కుటుంబ సభ్యులు సంఘటన చేరుకున్నాడు. అప్పటికే అక్కడ పాపన్నకు సంబంధించిన దుస్తులు, పాదరక్షలు, బైక్ ఉండడంతో ఈ వస్తువులు తన తండ్రేనని నిర్ధారించుకొని నేరుగా హద్నూర్ పీఎస్ లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హద్నూర్ పోలీసులు వ్యక్తి అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. మంజీరా నదిలో దూకి ఆర్టీసీ డ్రైవర్ పాపన్న మృత దేహం కోసం మత్స్యకారుల సహకారంతో గాలింపుచర్యలు చేపట్టి శనివారం మృతదేహాన్ని వెలికి తీశారు. ఇదిలా ఉండగా పాపన్న భార్య శశిరేఖ గత నాలుగేళ్ల క్రితం మృతి చెందగా కూతురు, కొడుకులను సాదుకుంటూ ఆర్టీసీ డ్రైవర్ గా కొనసాగాడు. ఈ మేరకు మృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుజిత్ తెలిపారు.

## ఆందోల్ లో ఉపాధి కల్పించడమే లక్ష్యంగా

### పరిశ్రమలు ఏర్పాటు కు కృషి

(మొదటి పేజీ తరువాయి..)

పరిశీలించారు . పరిసర ప్రాంతాలలో ఉన్న వారికి ఈ పరిశ్రమలో ఉపాధి కల్పించడాన్ని స్వాగతించారు. పరిశ్రమ మరింత విస్తరించి రానున్న రోజుల్లో మరో 500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహద పడాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే కంపెనీలకు ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, ఆర్ ఆర్ డి డిస్టలరీ ఎమ్ డి కొండల నిపుణ్ రెడ్డి, కంపెనీ డైరెక్టర్ త్రిష, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చెర్మన్ చిట్టి బాబు,మార్కెట్ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, బండ అభిలాష్ రెడ్డి తీగల నర్సిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఏ జి పి శంశీర్ బేగ్,ఆందోల్ జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్లు అరుణ్, శ్రీను, రాజశేఖర్,, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

సమర్ధవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు సమర్ధవంతమైన, పారదర్శక పాలన అందించడం సర్పంచుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అన్ని వర్గాల సమన్వయంతో గ్రామాల సమగ్రాభివృద్ధి సాధించాలని సూచించారు.ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి స్పందించాలని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో మమేకమై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు.గ్రామ పంచాయతీలను ఆదర్శవంతమైన స్థానిక సంస్థలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో మరియు ఇన్‌చార్జ్ జిల్లా పంచాయతీ అధికారి జానకి రెడ్డి, డీఎల్పీవోలు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు మరియు ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లా నుండి నాలుగు ప్రాజెక్టులు ఎంపిక -

**మేజర్ న్యూస్ ప్రతినిధి....**

జనవరి 7 నుండి 9 వరకు మూడు రోజులపాటు కామారెడ్డి విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా విద్యార్థులు ప్రతిభను చాటారు. సీనియర్ విభాగంలో పాల్గొన్న నాలుగు ప్రాజెక్టులను జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు రాష్ట్రం నుండి జాతీయస్థాయికి 21 ప్రాజెక్టులు ఎంపిక చేయగా అత్యధికంగా మెదక్ జిల్లా నుండి నాలుగు ప్రాజెక్టులు ఎంపిక , ఎంపికైన విద్యార్థులను గైడ్ టీచర్ లను కలెక్టర్ రాహుల్ రాజ్ మరియు అదనపు కలెక్టర్ నగేష్ గార్లు అభినందించారు.ఎంపికైన ప్రాజెక్టుల వివరాలు 1. బి.మహతి గీతా హైస్కూల్ తూప్రాన్ వ్యర్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్ లకు ప్రత్యామ్నాయం అనే అంశం 2. అక్షయ్ సిద్ధార్థ రూరల్ హై స్కూల్ మాచవరం ఎమర్జింగ్ టెక్నాలజీ అనే అంశం 3.ా. గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చికోడ్ లింగాయపల్లి నీటి సంరక్షణ మరియు నిర్వహణ అంశం 4. ఆఫీ ఫా సరస్వతీ కాన్వెంట్ హై స్కూల్ మెదక్ వినోద భరిత గణితం . జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులు ఇదే స్ఫూర్తి తో జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రాణించి జిల్లాకు పేరు తేవాలని ఆకాంక్షించారు వీరితో పాటు సౌత్ ఇండియా సైన్స్ ఎగ్జిబిషన్ లో టీచర్ విభాగంలో ప్రథమ స్థానం పొందిన జడ్.పి.హెచ్.ఎస్ కొడుపాక ఉపాధ్యాయుడు వెంకట రమణ ను కూడా అభినందించారు.ఈకార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఏఎస్ఓ నవీన్ మరియు గైడ్ టీచర్ లు పాల్గొన్నారు



# కుకునూరుపల్లిలో గ్రామసభ

- పిహెచ్సి డాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు...
- ఉపసర్పంచ్ ఆరుగురు వార్డు సభ్యులు గైహాజర్....
- గ్రామంలో సమస్యలన్నీ పరిష్కరిస్తా సర్పంచ్....



కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో శనివారం సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో గ్రామస్తులు పలు సమస్యలను లేవనెత్తారు. ప్రధానంగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం లేదని మరియు ఆరు నెలల నుండి ఒక్క డెలివరీ కూడా చేయలేదని,సమయపాలన పాటించడం లేదని,డాక్టర్ పర్వీన్ పైన ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు, గ్రామంలో విద్యుత్ లోవోల్టేజ్, మిషన్ భగీరథ వాటర్, డ్రైనేజీ సిసి రోడ్లు మైకులు సీసీ కెమెరాలు వీధి దీపాలు పలు సమస్యలు లేవనెత్తిన గ్రామస్తులు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. గ్రామంలో డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణ పనులు చేపడతాం,విద్యుత్ సమస్యలు వీధి దీపాలు సీసీ కెమెరాలు,సమస్యలన్నిటిని పరిష్కరిస్తాము. ఈ సంవత్సరం బొడ్రాయి పండుగ నిర్వహిస్తాం ప్రతి ఒక్క కుల సంఘాలు సహకరించాలని తెలిపారు. గ్రామ సభలో ఉప సర్పంచ్, ఆరుగురు వార్డ్ మెంబర్లు హాజరు కాకపోవడంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ కాసం నవీన్ గ్రామానికి 55000 రూపాయలతో బాడీ ఫ్రీజర్ ఇస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న రెడ్డి మాజీ సర్పంచులు కాచం నవీన్ అయ్యలం శివ మాజీ ఎంపీటీసీలు వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంచినీటి కోసం పైపు లైన్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని షాకత్ పల్లి గ్రామంలో శనివారం మంచినీటి కోసం పైప్ లైన్ పనులు ప్రారంభించామని గ్రామ సర్పంచ్ సునీతబాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా గ్రామంలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామంలో గ్రామస్తులు నీటిని వృధా చేయకుండా తాగునీటిని వాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరా రాములు,గ్రామ కార్యదర్శి శ్యామల,వార్డు సభ్యులు నరేష్ నాయక్, సూర్య,జైపాల్,బిక్షపతి, భాస్కర్,లాల్యా, బాల్య, నాగరాజు, శుభకర్,నరేష్, ప్రవీణ్ నాయక్, వాటర్ మెన్ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నగర వన యోజన పనులు చూసిన జిల్లా అటవీ శాఖాధికారి జో జో






రామాయంపేట, మేజర్ న్యూస్ : రామాయంపేట మండల పరిధి అక్కన్నపేట అటవీ ప్రాంతంలో జరుగుతున్న నగర వన యోజన పనులను జిల్లా అటవీశాఖ అధికారి జోజో పర్యవేక్షించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అక్కడే ఉన్న కాంట్రాక్టర్ను ఆయన ఆదేశించారు. అలాగే అటవీ పరిసరాలు చూసిన మీదట దాన్ని ఆనుకొని ఉన్న చెరువును సైతం జోజో పరిశీలించడం జరిగింది. అడవిలో ఉండే వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు ఈ చెరువు అనుకూలంగా ఉంటుందా అనేదానిపై పరిశీలించారు. ఆయన వెంట స్థానిక రేంజర్ విద్యాసాగర్, బీట్ ఆఫీసర్లు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన-సీమంతం కార్యక్రమాలు



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండలం రామోజీపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం అన్నప్రాసన, సీమంతం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.. చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు, గర్భిణీ స్త్రీల శ్రేయస్సు లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టగా తల్లులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీశైల హాజరై మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. వార్డ్ సభ్యులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు.ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించగా, గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించి ఆశీర్వదించారు. పిల్లల తల్లులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగాపాల్గొన్నారు.అనంతరం ఏఎల్ఎంసీ కమిటీని సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. అంగన్వాడీ విధి నియమాలను పరిశీలించడం, కేంద్రం పనితీరును పర్యవేక్షించడం వంటి బాధ్యతలను ఈ కమిటీ వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కవిత, హేమలత గ్రామస్తులు పాల్గొన్నారు..

## పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలని ఎంఈఓ వెంకటేశం అన్నారు. శనివారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పేరెంట్స్, టీచర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద పిల్లల సంక్షేమానికి నిధులు కెటాయిచండంతో పాటు ఉచిత విద్య, మధ్యాహ్నభోజనం అందిస్తుందన్నారు. విద్యార్థులను పరీక్షల సమయంలో ఇబ్బందులు పెట్టవదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్దిరాములు తదితరులున్నారు.

## గుర్రాలగొందిలో ప్రజావాణి కార్యక్రమం

- ప్రజల నుండి 25 అర్జీలను స్వీకరించిన గ్రామ సర్పంచ్

సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుండి





అర్జీలను స్వీకరించినట్లు సర్పంచ్ ఆకుల స్వప్న హరీష్ అన్నారు. శనివారం నారాయణరావుపేట మండల పరిధిలో గుర్రాలగొంది గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆకుల స్వప్న హరీష్ ఆధ్వర్యంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుండి రెవెన్యూ, పింఛన్లు, విద్యుత్ సమస్యల పై 25 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆ అర్జీలను గ్రామంలో ఉన్న సంబంధిత శాఖ మంత్రులకు పంపించి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెజుగాం కృష్ణ, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం కృషితో ఎదగాలి

- ఏపిఎం ధర్మసాగర్



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: మహిళలు స్వయం కృషితో ఎదగాలని ఏపీఎం ధర్మసాగర్, రాఘవపూర్ గ్రామ సర్పంచ్ గ్యార పద్మ శ్రీనివాస్ లు అన్నారు. శనివారం మండల పరిధిలోని రాఘవపూర్, పుల్లూరు, చింతమడక, ఇరుకోడు క్లస్టర్లలో అసిలి జాతికి సంబంధించిన నాటుకోళ్లను మహిళా సంఘాలలోని పలువురు సభ్యురాళ్లకు కోళ్లను వారు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఎంతో కోంత కుటుంబానికి ఆసరాగా ఉండాలనే ఉద్దేశంతో, పెరటి కోళ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవాపూర్ మాజీ సర్పంచ్ ఏర్వ రమేష్, సిసిలు హనుమంత రెడ్డి, సంధ్య, భాగ్య, రాజ మల్లయ్య పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకం



కుకునూరుపల్లి/మేజర్ న్యూస్. విద్యార్థి జీవితంలో 10వ తరగతి కీలకమని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం శనివారం జరిగింది. మరో 20 రోజుల్లో పరీక్షలు జరగనున్నాయని అందుకోసం విద్యార్థులను క్రమ పద్ధతిగా చదివించేలా కృషి చేయాలని తల్లిదండ్రులకు తెలిపారు. మొబైల్ ఫోన్ లకు టీవీలకు దూరంగా ఉంచాలని తెలిపారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని ప్రతిరోజు ఉదయం 5 గంటల లోపు నిద్రలేపి చదివించాలని వారికోసం ప్రత్యేకంగా ఒక గదిని ఏర్పాటు చేసి అందులో చదువుకునేలా చూడాలని సూచించారు. ఉత్తీర్ణత కోసం కాకుండా అత్యధిక మార్పులు సాధించేలా వారిపై శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కళ్యాణం కమనీయం అంగరంగ వైభవంగా పెద్దమ్మతల్లి ఉత్సవాలు

- బోనాలు శివసత్తుల. పోతురాజుల ఆటపాటలతో మారుమోగిన రాంపూర్
- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన సర్పంచ్ నెల్లి రాజు సంగమేశ్వర్



కొల్చారం సూర్య మేజర్ న్యూస్. మెదక్ జిల్లాకొల్చారం అందరు కేంద్రంలోని రాంపూర్ గ్రామంలో పెద్దమ్మతల్లి 4వ వార్షికోత్సవం సందర్భంగా రాంపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద కల్యాణోత్సవంతో పాటు హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు ముదిరాజు సంఘం సభ్యులతో పాటు గ్రామస్తులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.. అన్నదాన కార్యక్రమం తో పాటు భక్తులు నమ్మినవారికి కోరికలనుచ్చి పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపు జరిపారు అంతకుముందు సర్పంచ్ సంగమేశ్వర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల రాంపూర్ గ్రామం పాడి పంటతో పాటు ప్రజలు సుభిక్షంగా ఉండాలని తెలిపారు..శ్రీ గత మూడు రోజుల నుంచి గ్రామంలో పండగ వాతావరణం జరగడం సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు గ్రామ అభివృద్ధి తో పాటు దేవుని దయవల్ల గ్రామం సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు వందలదిమంది భక్తులతో బోనాల ఊరేగింపు కమనీయంగా మారింది . డప్పులతో ఆటపాటలతో డీజే సౌండ్ బాక్సులు ముందు యువకులు పెద్ద ఎత్తున డ్యాన్సులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంగిటి పోచయ్య. ఉప సర్పంచ్ శ్రీశైలం ఆకుల రాజు కోడిచంం ప్రశాంత్ ముదిరాజ్ రవి ముదిరాజ్ కృష్ణ గంగరాజు బాలరాజు.ఆంజనేయులు. మంగమ్మ. మంద సోమశేఖర్ నర్సింలు తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు

# వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో పీటీఎం సమావేశం



కొల్చారం సూర్య మేజర్ న్యూస్. మెదక్ జిల్లా కొల్చారం మండలం వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో పిటిఎం సమావేశం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఉమారాణి హాజరై పాఠశాల యొక్క అభివృద్ధి మరియు హాజరు పట్టికను పరిశీలించి తల్లిదండ్రులకు తమ పిల్లలను క్రమం తప్పకుండా బడికి పంపించాలని 100% హాజరు విద్యతోపాటు తరగతిలో ఫస్ట్ ఉండి విద్యార్థులు లీడర్షిప్ ను పెంపొందించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏగొండ ఉపాధ్యాయులు బాలరాజ్ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పాటు చేసిన 8 మెగా పవర్ ట్రాన్స్ఫరస్

## - ఏఈ వెంకటేశ్వర్లు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలోని సబ్ స్టేషన్ లో శనివారం 8 మెగా వోల్టేజ్ ఆమ్స్ ను ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన 8 మెగా పవర్ ట్రాన్స్ఫార్మర్ను తూప్రాన్ విద్యుత్ ఏ ఈ వెంకటేశ్వర్లుతో కలిసి గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ప్రారంభించారు. మెరుగైన విద్యుత్తు అందించేందుకు మెగా పవర్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసినట్లు, అలాగే పది సంవత్సరాల వరకు ఎలాంటి లో వోల్టేజ్ సమస్య ఉండదని ఆయన పేర్కొన్నారు. రైతుల కోసం అటు ప్రభుత్వం, ఇటు అధికారులు చేసిన కృషికి రైతులందరి తరపున సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మల్కాపూర్ గ్రామంలో గ్రామ సభ

## - సర్పంచ్ ఆంజనేయులు గౌడ్



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో గ్రామ సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. గతంలో గ్రామస్తుల ఐక్యతతో పారిశుధ్య విభాగంలో గ్రామానికి జాతీయ అవార్డు రావడం జరిగిందన్నారు. కలిసికట్టుగా పనిచేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి, దేశ ప్రధాని ల దృష్టిలో పడేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతానికి గ్రామస్తులు పంచాయతీ పాలకవర్గాన్నికి సహకరించాలని సర్పంచ్ గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉప సర్పంచ్ స్వామి, పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భక్తి భావంతో విరాళం అందించిన కౌన్సిలర్ నరేందర్ రెడ్డి



గుమ్మడిదల మేజర్ న్యూస్ : జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న శ్రీ జ్యోతిర్లింగ శివాలయానికి గుమ్మడిదల కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు కౌన్సిలర్ నరేందర్ రెడ్డి శనివారం 1,11,117 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భక్తి భావంతో దేవాలయ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలి అని అన్నారు. గ్రామంలో శివాలయం నిర్మాణం ప్రతి భక్తుడి కల అని తెలిపారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. భక్తులు అందరూ సహకరించి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.జిన్నారం గ్రామ ఐక్యతకు ఆలయం కేంద్ర బిందువుగా మారుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శివాలయ ఆలయ కమిటీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# టీజీఐఐసీ ద్వారా 293 ఎకరాల భూసేకరణ ప్రారంభం



కొండాపూర్ మేజర్ న్యూస్ : ముని దేవునిపల్లి గ్రామంలో రెవెన్యూ సర్వేకు శ్రీకారం మండల పరిధిలోని ముని దేవునిపల్లి గ్రామ రెవెన్యూ శివారులో సర్వే నంబర్ 92లో ఉన్న 293 ఎకరాలు 17 గుంటల భూమిపై భూసేకరణ కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. (టీజీఐఐసీ) ఆధ్వర్యంలో ఈ భూమిని సర్వే చేసి పరిశ్రమల స్థాపనకు సిద్ధం చేస్తున్నారు. పరిశ్రమల అభివృద్ధికి చర్యలు ఈ భూమిని ప్రైవేట్ పరిశ్రమల అభివృద్ధి కోసం కంపెనీలకు కేటాయించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రాంతీయ అభివృద్ధి సాధించడం లక్ష్యంగా అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఏడి సర్వే డ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ హనీష్, తహసిల్దార్ అశోక్, ఆర్ఐ రాజు, సర్వేయర్లు, గ్రామ సర్పంచ్ కృష్ణ, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థినీయులకు పరామర్శించి పండ్లు పంపిణీ చేసిన ప్రజా ప్రతినిధులు



రేగోడు మేజర్ న్యూస్: కేజీబీవీ బాలికల విద్యాలయంలో అస్వస్థకు గురై కోలుకుంటున్న విద్యార్థినీయులకు రేగోడు లోని పాఠశాలలో శనివారం మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి స్థానికంగా లేకపోవడంతో కేజీబీవీ ప్రత్యేక అధికారిని స్వయంప్రభ తో విద్యార్థినీయుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు,సీనియర్ నాయకులు కుమ్మరి నారాయణ,మాజీ ఎంపిటిసి అనితరామా గౌడ్ పార్టీ శ్రేణులకు పాఠశాలకు పంపించి విద్యార్థినీయులకు పండ్ల పంపిణీ చేయించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దత్తు,అంజా గౌడ్,ఎల్లా గౌడ్,సంగప్ప, చాంద్ పాషా, సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం




రామాయంపేట మేజర్ న్యూస్ : వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు ఆరోగ్యకరమైన పౌష్టికాహారాన్ని అందించాలని, టెలివిజన్ కు మరియు మొబైల్ ఫోన్ కు విద్యార్థులను దూరంగా ఉండేలా చూడాలని, విద్యార్థులు ఇంటి వద్ద చదువుకునే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాంపూర్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఈశ్వరయ్య అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు అర్జున్, సుకన్య, నరేష్, కుమారస్వామి, సయ్యద్ తల్లిదండ్రులు బాలలక్ష్మి, రేఖ, సౌందర్య, హమీద, శోభ ఏఎన్ఎం మమత తదితరులు పాల్గొన్నారు.

# జావ త్రాగిన ఏడుగురు విద్యార్థుల అస్వస్థత.

- ఆస్పత్రిలో వైద్య చికిత్సలు.
- రామాయంపేట హైస్కూల్లో ఘటన.
- డీఈవో విజయ విచారణ. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.
- చిన్న విషయాన్ని పెద్దగా చూపొద్దన్న డిఇఓ విజయ.
- విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉంది, ఆస్పత్రి సూపరింటెండెంట్.



రామాయంపేట, మేజర్ న్యూస్: ఈ ప్రొద్దున్నే జావ త్రాగిన రామాయంపేట బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు వాంతులు చేసుకున్నారు. శనివారం నాడు ఈ ఘటన చోటుచేసుకుంది. రోజులాగే మధ్యాహ్న కార్మికులు రాగి జావ తయారు చేశారు. అనుకోకుండా అక్కడే పని చేస్తున్న స్వీపర్ చాలా రోజుల క్రితం నాటి బెల్లం తీసుకొచ్చి అందులో వేయడం వల్ల ఏడుగురు పిల్లలు అస్వస్థతకు గురైనట్లు తెలుస్తుంది.కాగా విషయాన్ని గమనించిన ప్రిన్సిపాల్ నాగమణి అప్రమత్తమై ఒలకపోయడంతో మిగతా విద్యార్థులకు ముప్పు తప్పింది.అప్పటికే కొందరు జావ త్రాగటంతో వాంతులు చేసుకొని ఆసుపత్రి పాలయ్యారు. వైద్యులు వీరిలో ఆరుగురికి టాబ్లెట్లు ఇచ్చి పంపగా ఒకరిని మాత్రం ఆసుపత్రిలో చేర్చుకొని చికిత్స అందించారు.కాగా ఇక్కడి బాలుర ఉన్నత పాఠశాలలో 180 మంది విద్యార్థులు చదువుతుండగా.. ఆరవ తరగతి కి చెందిన విజయ్, సిద్ధు,విష్ణు,చరణ్, ప్రవీణ్,ప్రభాస్, అరవింద్ లు వాంతులు చేసుకోవడం జరిగింది. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ లింబాద్రి తెలిపారు.విషయం తెలుసుకున్న జిల్లా విద్యాశాఖ అధికారిని విజయ, తహసిల్దార్ రజని, మండల విద్యాధికారి శ్రీనివాస్ లు హై స్కూల్ కు వచ్చి బాధిత విద్యార్థులతో విషయాన్ని తెలుసుకున్నారు. అనంతరం డిఇఓ విలేకరులతో మాట్లాడుతూ బాధ్యులపై చర్యలు తప్పవన్నారు. హైస్కూల్లో జరిగిన విద్యార్థుల అస్వస్థత ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి సదరు బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.ప్రస్తుతం పిల్లలకు ఎలాంటి హాని లేదన్నారు.స్కూల్లో సిబ్బంది నడుమ మనస్పర్ధలు ఉన్నాయని డీఈవో తెలిపారు.ఇప్పటికే పలుమార్లు హెచ్చరించినా వారిలో మార్పు రావటం లేదని పేర్కొన్నారు. అందువల్ల చివరిసారిగా విచారణ జరిపి పాఠశాలలో అనవసర రాద్ధాంతంపై చర్య తప్పదని హెచ్చరించారు.చిన్న సమస్యను పెద్దగా చూపొద్దు: డిఇఓ. ఈరోజు బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన విషయం చిన్నదే. అనుకోకుండా పాత బెల్లం వేయడం వల్ల ఈ పొరపాటు జరిగినట్లు తెలుస్తున్నది. పిల్లలు కూడా క్షేమంగా ఉన్నారు. అందువల్ల మీడియా చిన్న,చిన్న విషయాలను అతిపెద్దగా చూపొద్దని డీఈఓ కోరారు. ప్రస్తుతం పరీక్షల సీజన్. అందువల్ల పదవ తరగతి విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది. అందరూ సమన్వయంగా ఉండి బోధనపై శ్రద్ధ చూపాల్సిందిగా సిబ్బందికి సూచించారు.



# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలి

## -: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి..పల్లెల సర్వతో ముఖాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా సర్పంచులు అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యపిలుపునిచ్చారు.నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో నిర్వహించిన ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా శనివారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణలో పొందిన అవగాహనను గ్రామాల అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శక పాలన అందించడం సర్పంచుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అన్ని వర్గాల సమన్వయంతో గ్రామాల సమగ్రాభివృద్ధి సాధించాలని సూచించారు.ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి స్పందించాలని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో మమేకమై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు.గ్రామ



పంచాయతీలను ఆదర్శవంతమైన స్థానిక సంస్థలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో మరియు ఇన్‌చార్జ్ జిల్లా పంచాయతీ అధికారి జానకి రెడ్డి, డీఎల్పీవోలు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు మరియు ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



# కక్ష సాధింపు రాజకీయాల కలకలం

కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొన్ని గ్రామపంచాయతీలలో కక్ష సాధింపు రాజకీయాలు ప్రారంభమయ్యాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులు తమకు అనుకూలంగా లేని మాజీ ప్రజా ప్రతినిధులు, గతంలో పాలించిన వారిపై లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారని గ్రామాల్లో చర్చ జరుగుతోంది.అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇబ్బందులు తమకు అనుకూలంగా లేని వ్యక్తులు ఎక్కడ వ్యాపారం చేస్తున్నారు? వారి వివరాలు సేకరించి ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. బిల్లులు నిలిపివేత -- పనులకు అడ్డంకులు “మా మాట వినాలి” అంటూ హెచ్చరికలు గ్రామపంచాయతీ పరిధిలో పనులు చేసినా బిల్లులు ఇవ్వబోమని స్పష్టం చేస్తున్నారనే ప్రచారం ఉంది. గతంలో జరిగిన నిర్మాణాలకు అనుమతులు, అనుమతులకు మించి నిర్మాణాలపై నోటీసులు ఇస్తూ ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.“మా మాట వింటే ఇబ్బంది లేదు, లేకపోతే ఇబ్బందులు తప్పవు” అని హెచ్చరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తీర్మానాలు లేకుండా పనులు? సర్పంచ్ -- ఉపసర్పంచ్ పై విమర్శలు కొన్ని గ్రామాల్లో సర్పంచ్, ఉపసర్పంచ్ కలిసి వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వకుండా పనులు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. గ్రామ సభ తీర్మానాలు లేకుండానే పనులు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.మరికొన్ని గ్రామాల్లో ఉపసర్పంచ్ పెత్తనం కొనసాగుతోందని సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రశ్నిస్తే కేసుల బెదిరింపులు? అధికార పార్టీ నేతలపై ఆరోపణలు తమను ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టించేందుకైనా వెనుకాడమని కొంతమంది అధికార పార్టీ ప్రజాప్రతినిధులు హెచ్చరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.“ఎన్నికల్లో బాగా ఖర్చు పెట్టాం... మా డబ్బు మాకు రావాలి కదా” అని చెప్పుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది.హామీలు ఎక్కడ? ప్రమాణాలు ఎక్కడ? పారదర్శక పాలనకు విరుద్ధంగా వ్యవహారం ఎన్నికల సమయంలో పారదర్శక పాలన అందిస్తామని, ఒక్క రూపాయి కూడా అవినీతి చేయమని, రాజ్యాంగానికి లోబడి పనిచేస్తామని ప్రమాణం చేసిన ప్రజాప్రతినిధులు ఇప్పుడు ఆ హామీలను పక్కనబెట్టి స్వలాభం కోసం అక్రమాలను ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.నిబంధనల ప్రకారం పాలన సాగాలి ఈ ఆరోపణలన్నింటిపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు నిబంధనలకు లోబడి, రాజ్యాంగబద్ధంగా ప్రజల కోసం పనిచేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజాస్వామ్యంలో అధికారమంటే బాధ్యత... కక్ష సాధింపుకాదు అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# నూతన కౌన్సిలర్ లకు ఘన సన్మానం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ జహీరాబాద్ నియోజకవర్గం తెలంగాణ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఈరోజు పచ్చ తోరణం హోటల్లో మున్సిపాలిటీ ఎలక్షన్లో కౌన్సిలర్ గా గెలుపొందిన కౌన్సిలర్లు అయిన కోహిర్ మున్సిపాలిటీ చైర్మన్ అశోక్ గారికి, మన ఎరుకల కులస్తుల కౌన్సిలర్లు జాజుల శ్రీకాంత్, సదాశివపేట్ నర్సింలు గార్లకు మన ఎరుకల కుల సంఘాల నాయకులు, కుల పెద్దలు, బంధుమిత్రులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈయొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా కోహిర్ మండల మున్సిపాలిటీ చైర్మన్ అశోక్ హాజరై ఎరుకల కులస్తులకు అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది కోహిర్ మండల మున్సిపాలిటీ 3 వార్డు కౌన్సిలర్ జాజుల శ్రీకాంత్, సదాశివపేట్ మండల మున్సిపాలిటీ 2 వార్డు కౌన్సిలర్ నర్సింలు మాట్లాడుతూ ఎరుకల కులస్తులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, ఎరుకల కులస్తులకు ఎలాంటి సమస్యనైనా తీర్చడంలో ముందుంటామని చెప్పడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంఘ నాయకులు కెంపుల రాజు, మాజీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నిమ్మల కిష్టయ్య మాట్లాడుతూ, ప్రతి ఎరుకల కులస్తుడు రాజకీయంగా, వ్యాపార, ఉద్యోగ పరంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కోరడం జరిగింది. ఈ సమావేశానికి జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉన్న మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కుల పెద్దలు, నాయకులు ,కులస్తులు,బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని సన్మాన కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

# గ్రామ సభ ద్వారా భూరీసర్వే పై అవగాహన సదస్సు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ భూభారతి భూరీసర్వే లో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని ముస్తఫా పూర్ గ్రామంలో శనివారం నాడు గ్రామసభ ద్వారా ప్రజలకు భూరీసర్వే పై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్(రెవెన్యూ) మాధురి,జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా, రాయికోడ్,మునిపల్లి మండలల మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,మండల రెవెన్యూ అధికారులు,గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, నాయకులు,గ్రామ ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్(రెవెన్యూ) మాధురి మాట్లాడుతూ భూరీసర్వే చేయడం ద్వారా నిర్దిష్ట భూభాగాల సరిహద్దులు నవీకరించడం జరుగుతుందని దీని ద్వారాఎటువంటి భూవివాదాలకు తావులేకుండా ఎవరి భూమి ఎంత ఉంది,పట్టాదారులు ఎవరనేది ఖచ్చితంగా తెలుస్తుందని పాత రికార్డుల్లో తప్పొప్పులను సరిచేస్తూ నిజమైన పట్టాదారులకు న్యాయం చేకూరుతుందని భూమిని మ్యాప్ చేస్తూ,నక్ష నవీకరించడం ద్వారా ఆన్లైన్ లో తప్పొప్పులు లేకుండా చూపిస్తుందని తెలిపారు.మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి లో జరిగిన అవకతవకలను సరిచేస్తూ భూభారతిని అందుబాటులోకి తీసురావడం జరిగిందని అలాగే భూభారతి భూరీసర్వే చేయడం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలంగాణ వ్యాప్తంగా భూభారతి భూరీసర్వే లో భాగంగా పైలెట్ ప్రాజెక్టు గా కొన్ని గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని రాయికోడ్ మండలంలో ముస్తఫా పూర్ గ్రామం ఎంపిక చేయడం సంతోషకరమైన విషయం అని తెలిపారు.




# దత్తాత్రేయ షష్ఠమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని శ్రీ మాణిక్ ప్రభు ఆలయ ప్రాంగణంలో నెలకొల్పబడిన శ్రీ గురుదత్తాత్రేయ స్వామి వారి షష్ఠమ వార్షికోత్సవానికి 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత ముఖ్య అతిథులుగా విచ్చేసి దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమం బల్లెం భారతమ్మ లక్ష్మయ్య గారి నేతృత్వంలో ఆలయ కమిటీ పర్యవేక్షణలో నిర్వహించారు. ఉదయం 6.00 గంటలకు స్వామి వారికి మేల్కొలుపు, అభిషేకము, ప్రత్యేక పుష్పాలంకరణ నిర్వహించారు. తదుపరి గీతామందిర్ బృందం వారిచే భగవద్గీత పారాయణము, భజన కార్యక్రమము నిర్వహించారు. తదుపరి ఆలయకమిటి వారి ఆధ్వర్యంలో భక్తులందరికి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో భగవద్గీత బృందం సభ్యులు శిరీష, శీలవతి, శమంత, స్రవంతి, కవిత, శశికళ, మాధవి, జగదీశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు చిదానందం, గాజుల కృష్ణ, లక్ష్మయ్య, విజయ్ కుమార్, బల్లెం సతీష్, ఈశ్వరయ్య, మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు రామన్న, అనిల్, అఖిల్, అంజి గౌడ్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# రేపటితో ముగియనున్న పోటీ పరీక్షల ఉచిత శిక్షణ దరఖాస్తు ల స్వీకరణ....

**- ఈనెల 22 లోగా టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ లో పోటీ పరీక్షల ఉచిత శిక్షణ కు దరఖాస్తు చేసుకోవాలి**

**- ఎస్సీ బిసి ఎస్టీ అభ్యర్థులు అర్హులు**

**- జిల్లా ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ అధికారి అఖిలేష్ రెడ్డి**



సంగారెడ్డి న్యూస్ ప్రతినిధి: టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ లో గ్రూప్ 1,2,3,4, ఆర్ ఆర్ బి, ఎస్ఐ , కానిస్టేబుల్, ఎస్ ఎస్ సి తదితర పోటీ పరీక్షల ఉచిత శిక్షణ కు దరఖాస్తు ఈ నెల 22 లోగా చేసుకోవాలని జిల్లా ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ అధికారి అఖిలేష్ రెడ్డి , టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ లు తెలిపారు. పోటీ పరీక్షలకు 5 నెలల ఫౌండేషన్ కోర్సు ద్వారా ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి 3 లక్షల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ బీసీ, ఎస్టీ అభ్యర్థులు ఆన్లైన్ లో tsstudycircle .co.in లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మార్చి 1 న స్థానిక ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.మెరిట్ ఆధారంగా 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి 5 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు ఫోన్ నం 91822 20112 లో సంప్రదించాలని కోరారు.

# చనిపోతున్నా.. బిడ్డ.. క్షేమంగా ఉండండి

**- కూతురికి వీడియో కాల్ చేస్తూ**

**- మంజీరా నదిలో దూకి ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య**



న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ : బిడ్డ నేను చనిపోతున్నా.. మీరందరు క్షేమంగా ఉండండి అంటూ ఓ తండ్రి తన కూతురుకు వీడియో కాల్ చేసి మంజీరా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం చాల్కి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి హద్నూర్ ఎస్ఐ సుజిత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఝరాసంగం మండలం కుప్పానగర్



గ్రామానికి చెందిన పాపన్న(42) అనే వ్యక్తి గత కొంత కాలంగా నారాయణ ఖేడ్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ఇంట్లో ఏం జరిగిందో ఏమో కాని తన ద్విచక్ర వాహనంపై న్యాల్కల్ మండలం చాల్కి గ్రామ సమీపంలో గల ఎన్ఏపి ట్యాంకు (మంజీరా నది) వద్దకు వచ్చి తన కూతురైన స్వాతికి వీడియో కాల్ చేసి అమ్మా.. నేను చనిపోతున్నా.. తమ్ముడు.. నీవు జాగ్రత్తంగా ఉండండి అంటూ ఫోన్ కట్ చేశారు. దీంతో వెంటనే కూతురు స్వాతి, కుమారుడు హర్షతోపాటు బంధువులు, కుటుంబ సభ్యులు సంఘటన చేరుకున్నాడు. అప్పటికే అక్కడ పాపన్నకు సంబంధించిన దుస్తులు, పాదరక్షలు, బైక్ ఉండడంతో ఈ వస్తువులు తన తండ్రేనని నిర్ధారించుకొని నేరుగా హద్నూర్ పీఎస్ లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హద్నూర్ పోలీసులు వ్యక్తి అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. మంజీరా నదిలో దూకి ఆర్టీసీ డ్రైవర్ పాపన్న మృత దేహం కోసం మత్స్యకారుల సహకారంతో గాలింపుచర్యలు చేపట్టి శనివారం మృతదేహాన్ని వెలికి తీశారు. ఇదిలా ఉండగా పాపన్న భార్య శశిరేఖ గత నాలుగేళ్ల క్రితం మృతి చెందగా కూతురు, కొడుకులను సాదుకుంటూ ఆర్టీసీ డ్రైవర్ గా కొనసాగాడు. ఈ మేరకు మృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుజిత్ తెలిపారు.

# సామ్రాజ్యవాద శక్తులను తిప్పికొట్టాలి రాజయ్య పిలుపు...

**- ప్రపంచ శాంతికి ముప్పు అమెరికా విధానాలు రాజయ్య వ్యాఖ్యలు**




పటాన్ చేరు మేజర్ న్యూస్ : పెట్టుబడి దారి వ్యవస్థ అత్యున్నత వికృత రూపమే సామ్రాజవాదమని ట్రంప్ నాయకత్వంలోని అమెరికా చర్యలు ప్రపంచవ్యాప్తంగా విద్వాంసాన్ని అక్రమములను సృష్టిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాజయ్య తీవ్రంగా విమర్శించారు. పటాన్చెరు పట్టణంలోని శ్రామిక భవన్లో నిర్వహించిన రెడ్ బుక్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచ దేశాలపై ఆధిపత్య ధోరణి పెరుగుతుందని ఆయన విమర్శించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వ్యవస్థలపై ఒత్తిడి తెస్తుందని ఆరోపణలు చేశారు. కార్మిక రైతు మధ్యతరగతి వర్గాలు ఐక్యంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. దోపిడి ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు అవసరమని ఆయన పేర్కొన్నారు. స్వలంబున స్వదేశీ అభివృద్ధి మార్గమే అనుసరించాలని సూచించారు. భారతదేశంపై అదనపు సుఖాలు విధించి ఒత్తిడి పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వరావు స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పక్కన వాహనాలు తొలగించాలి

**- సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్ ఆదేశాలు జారి**




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం డివిజన్ పరిధిలోని పలు వార్డులలో రోడ్ల పక్కన ఉపయోగంలో లేకుండా పార్క్ చేసిన వాహనాలను వెంటనే తొలగించాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్ శనివారం ఆదేశాలు జారీ చేశారు.ఆయన ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ అట్టి వాహనాలపై హెచ్చరిక స్టిక్కర్లను అంటించారు. కొన్ని నెలల నుంచి వాహనాల చుట్టూ చెత్తాచెదారం పేరుకు పోతుందని, ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని వెంటనే సంబంధిత వ్యక్తులు 24 గంటల్లో వాహనాలను అక్కడి నుంచి తొలగించాలని లేనిపక్షంలో సిబ్బంది వాటిని తీసివేయడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



# ఈటల రాజేందర్‌ను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

- కామారెడ్డి వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు
- ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు


ఎంపీ ఈటలను హౌస్ అరెస్ట్ చేసిన మేడ్చల్ పోలీసులు

**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21):** కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి నివాసంపై జరిగిన దాడి నేపథ్యంలో ఆయన్ను పరామర్శించేందుకు బయలుదేరిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను పోలీసులు శనివారం హౌస్ అరెస్ట్ చేశారు. మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి తో పాటు పలువురు పోలీసులు మేడ్చల్ మండలం పూడూరులో ఉన్న ఈటల రాజేందర్ నివాసానికి చేరుకుని బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. కామారెడ్డికి వెళ్లే ప్రయత్నం చేసిన ఈటలను పోలీసులు నిలువరించి గృహ నిర్బంధంలో ఉంచారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ,.. ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని తీవ్రంగా ఖండించారు. పోలీసులు గుండాయిజం చేస్తూ ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్య హక్కులను హరించే ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని, ఇందుకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# బోగస్ ఓట్ల తొలగింపు కోసమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం


- తహసీల్దార్ తారా సింగ్




**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21):** కేంద్ర ఎన్నికల సంఘం ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను నిర్వహించాలని ప్రభుత్వ అధికారుల సూచనల మేరకు శనివారం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాండూరు ప్రాంతానికి చెందిన పలు పార్టీల నాయకులతో తహసీల్దార్ తారా సింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ తారాసింగ్ మాట్లాడుతూ.... ఓటర్ల జాబితాలో నకిలీ పేర్లను తొలగించడం, అర్హులైన కొత్త ఓటర్లను చేర్చడం మరియు వివరాలను సరిచేయడం ద్వారా ఓటర్ల జాబితాను మరింత పారదర్శకగా మార్చడం కోసమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. మీ వార్డులలో దొంగ ఓటర్లు ఉంటే బి ఎల్ వోల ద్వారా ఇంటింటికి వెళ్లి గుర్తించి వాటిని తొలగించుకోవాలని సూచించారు. తప్పులు సవరణలు చేసుకోవడానికి ఆస్కారం ఉందని తెలిపారు. ఒక వాడ నుండి ఒక వాడకు తప్పుగా పడడం ఒక ఇంటిలో ఐదుగురు ఉంటే రెండు ఓట్లు ఒక వాడలో మూడు ఓట్లు ఒక వాడలో ఉండడం వాటిని సవరించుకోవడానికి అవకాశం కల్పించిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని రాజకీయ నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హబీబ్ లాల, టీజెస్ తాండూర్ డివిజన్ నాయకులు సోమన్న, బీజేపీ జిల్లా నాయకులు కృష్ణ ముదిరాజ్, బద్రీశ్వర్, టిఆర్ఎస్ నాయకులు సలీం, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, ఉప తాసిల్దార్ లలిత పాల్గొన్నారు.

# ముగిసిన సర్పంచుల శిక్షణ శిబిరం

- శిక్షణ పొందిన సర్పంచులకు ధృవీకరణ పత్రాలు అందించిన అధికారులు వినయ్ కుమార్, విశ్వ ప్రసాద్








**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి21):** తెలంగాణలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు గ్రామ పాలన, నిధులు, హక్కులు మరియు బాధ్యతలపై 5 రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ శిబిరాలు ముగిశాయి. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ తరగతులలో, పారదర్శకమైన పాలన, 2018 పంచాయతీరాజ్ చట్టం, మరియు పారిశుధ్యం వంటి 24 ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఐదు రోజుల నుండి వారి విధులు హక్కులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం శిక్షణ తరగతులు పూర్తి కావడంతో తాండూరు నియోజకవర్గంలోని పెద్దేముల్, బషీరాబాద్, తాండూర్, యాలాల మండలాల 144 మంది సర్పంచులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా శిక్షణ నిచ్చిన ప్రత్యేక అధికారులైన (ట్రైనింగ్). వికారాబాద్ ఎంపీడీవో వినయ్ కుమార్, యలాల్ ఎంపీడీవో శ్రీజ, డిఎల్‌పిఓ నియోజకవర్గ సర్పంచులు ఘనంగా సన్మానించారు. వారు ఇచ్చిన శిక్షణను స్ఫూర్తిగా తీసుకొని గ్రామాల అభివృద్ధి దిశగా కొనసాగిస్తామని సర్పంచులు పేర్కొన్నారు. ఇలాంటి ట్రైనింగులు మాకు ఎంతో ఉపయోగపడుతున్నాయని సర్పంచులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టి ఘనపూర్ సర్పంచ్ విజయ్ కుమార్ పటేల్, శనేస్పూర్ గ్రామ సర్పంచ్ ప్రవీణ్ గౌడ్, కోట బాస్ పల్లి సర్పంచ్ స్వరూప వెంకట్రాంరెడ్డి, గౌతాపూర్ సర్పంచ్ జన్నే సుజనా మహేష్, అల్లాపూర్ సర్పంచ్ చెన్నప్ప, వివిధ గ్రామాల సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ కల్లు రవాణాను అరికట్టాలి

- ఎక్సైజ్ ఎస్సై రవి ఫిర్యాదు చేసిన కోనాపూర్ గౌడ నాయకులు మహేష్ గౌడ్



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 21):** తాండూరు మండల పరిధిలోని కోనాపూర్,చెన్‌గెష్‌పూర్, గ్రామాలకు అక్రమంగా కల్లు రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తాండూర్ ఎక్సైజ్ ఎస్సై రవి గ్రామానికి చెందిన మహేష్ గౌడ్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ...తాండూరు పట్టణము నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కల్లును చెన్‌గెష్‌పూర్,కోనాపూర్ గ్రామాలలో విక్రయిస్తున్నారని టీఎస్ 7 యు సి 3146 డీసీఎం ద్వారా ప్రతిరోజు తరలిస్తున్న సంబంధిత ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు అన్నారు. అక్రమ కల్లు తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఎక్సైజ్ ఎస్సై రవి**

తాండూరు నుండి అక్రమంగా కల్లు రవాణా చేస్తున్నట్లు చెన్‌గెష్‌పూర్ గ్రామానికి చెందిన మహేష్ గౌడ్ ఫిర్యాదు అందిందని విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## డీసీసీ శిక్షణ శిబిరంలో వజ్రేష్ యాదవ్


డీసీసీ అధ్యక్షుల శిక్షణలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా డీసీసీ వజ్రేష్ యాదవ్..

**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21):** రాష్ట్రవ్యాప్తంగా డీసీసీ అధ్యక్షులకు నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటు, సంస్థాగత నిర్మాణంపై జరిగిన చర్చల్లో ఆయన పాల్గొన్నారు. పార్టీని కేడర్ స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు.


## విద్యార్థులకు గురుకుల మోడల్ పరీక్ష



**కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21):** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో శనివారం గురుకుల మోడల్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డి.వీ.నరేశ్‌రాజ్ మాట్లాడుతూ గత 45 రోజులుగా 4 నుంచి 7వ తరగతి విద్యార్థులకు ప్రతీ రోజు గురుకుల మోడల్ స్కూల్ పోటీ పరీక్షలపై కోచింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధతో పోటీ పరీక్షలను ఎదుర్కొనేందుకు ప్రతిభావంతులుగా తయారు చేస్తున్నామని తెలిపారు. ఆదివారం జరిగే గురుకుల ప్రవేశ పరీక్షలో విద్యార్థులు మంచి మార్కులను సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసిన తాండూరు బీజేపీ కౌన్సిలర్స్

- బీజేపీ నేత రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపిని కలిసిన నేతలు


ఎంపి కొండాను కలిసిన బీజేపీ నేతలు

**తాండూరు, మేజర్ న్యూస్ (పిబ్రవరి 21):** తాండూరు మున్సిపల్‌లో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరపున పోటీ చేసి గెలుపొందిన కౌన్సిలర్స్ శనివారం నాడు ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. తాండూరు మున్సిపల్‌లో ముగ్గురు బీజేపీ పార్టీ నుండి గెలుపొందారు. ఇందులో 28వ వార్డు నుండి మల్లేశం, 23వ వార్డు నుండి కిరణ్, 33వ వార్డు నుండి శ్రీకాంత్ రెడ్డి లు గెలుపొందారు. గెలుపొందిన కౌన్సిలర్స్, బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులైన ఉప్పరి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపి ని కలిశారు. తాండూరు లో బీజేపీ బలంగానే ఉన్నదని చాలా వార్డులల్లో స్వల్ప ఓట్ల తో ఓటమి చెందడం జరిగింది అని బీజేపీ నేత రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్స్ గా గెలుపొందిన వారిని ఎంపి కొండా అభినందించారు.

## రేపటి నుండి ప్రజావాణి కార్యక్రమం యధాతధం

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21):** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ( రేపటి) నుండి జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించాలని, తమ సమస్యలపై దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా

## అందోల్-జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి



**అందోల్ మేజర్ న్యూస్ :**
జోగిపేట మున్సిపల్ అభివృద్ధి కి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని బృందావనం కాలనీ పార్కులో ఏర్పాటుచేసిన సభలో మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబు, వార్డు కౌన్సిలర్లు మర్రి అరుణ కుమారి ప్రదీప్ , అల్లే మంజుల శ్రీకాంత్, కోరబోయిన సరస్వతి లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోనే బృందావన్ కాలనీ కి మంచి పేరు ఉందని, కాలనీవాసులందరూ ఐక్యంగా ఉండి ముందుకు పోవడం అభినందనీయమన్నారు. కాలనీలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషితో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన తెలిపారు. సీసీ రోడ్లు, విద్యుత్ దీపాలు, మిషన్ భగీరథ కనెక్షన్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. పార్కు అభివృద్ధికి కూడా ప్రభుత్వం పరంగా నిధులు మంజూరు చేసి అభివృద్ధి పరుస్తామన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. మెయిన్ రోడ్డు పైన స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారిని కాలనీవాసులు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కాలనీ అధ్యక్షులు అల్లే శ్రీకాంత్, కార్యదర్శి బస్వ సత్య ప్రకాష్, మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు, కోశాధికారి రవీందర్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాలకు పిలుపు




**కొండాపూర్ మేజర్ న్యూస్**
కొండాపూర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో "రెడ్ బుక్ డే" నిర్వహణ కొండాపూర్ మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో "రెడ్ బుక్ డే" సందర్భంగా సామూహిక పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించారు. "బరితెగించిన అమెరికన్ సామ్రాజ్యవాదం" అనే అంశంపై చర్చలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్ హాజరై ప్రసంగించారు. 1848 ఫిబ్రవరి 21 కారల్ మార్క్స్ రచించిన ద కమ్యూనిస్టు మార్క్ స్ట్ ప్రపంచాన్ని మార్చే మహోన్నత ఆశయానికి నాంది పలికిందని పేర్కొన్నారు. సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతూ కార్పొరేట్ శక్తులు ప్రభుత్వాల కంటే బలంగా మారుతున్నాయని, ప్రజాస్వామ్యం మార్కెట్‌కు బానిసవుతోందని విమర్శించారు. సామాజిక న్యాయం సాధనకు సోషలిజమే మార్గమని, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాల్లో కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె. రాజయ్యతో పాటు నాయకులు సుధాకర్, వెంకయ్య, సంజీవులు, అంజయ్య, వాణి తదితరులు పాల్గొన్నారు

# సామ్రాజ్యవాద శక్తులను తిప్పికొట్టాలి... రాజయ్య పిలుపు...

## ప్రపంచ శాంతికి ముప్పు అమెరికా విధానాలు... రాజయ్య వ్యాఖ్యలు...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**



పెట్టుబడి దారి వ్యవస్థ అత్యున్నత వికృత రూపమే సామ్రాజవాదమని ట్రంప్ నాయకత్వంలోని అమెరికా చర్యలు ప్రపంచవ్యాప్తంగా విధ్వాంసాన్ని అక్రమములను సృష్టిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాజయ్య తీవ్రంగా విమర్శించారు. పటాన్చెరు పట్టణంలోని శ్రామిక భవన్లో నిర్వహించిన రెడ్ బుక్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచ దేశాలపై ఆధిపత్య ధోరణి పెరుగుతుందని ఆయన విమర్శించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వ్యవస్థలపై ఒత్తిడి తెస్తుందని ఆరోపణలు చేశారు. కార్మిక రైతు మధ్యతరగతి వర్గాలు ఐక్యంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. దోపిడి ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు అవసరమని ఆయన పేర్కొన్నారు. స్వలంబున స్వదేశీ అభివృద్ధి మార్గమే అనుసరించాలని సూచించారు. భారతదేశంపై అదనపు సుఖాలు విధించి ఒత్తిడి పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వరావు స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**




మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఫిబ్రవరి 23వ తేదీ (సోమవారం) నుండి యథావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

132/33 కెవి సదాశివపేట్ సబ్ స్టేషన్‌లో నిర్వహణ పనులు చేపట్టనున్నందున, దాని పరిధిలోని కొండాపూర్ మండలంలో రేపు (22-02-2026) ఉదయం 09:00 గంటల నుండి 10:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి అవసరమైన జాగ్రత్తలు తీసుకుని సహకరించాలని అధికారులు సిద్ది రాజ్ జ్ఞప్తి చేశారు.

# ప్రజా భద్రత,సంక్షేమమే నా ధ్యేయం

**అందోల్ మేజర్ న్యూస్ :**




ప్రజల సంక్షేమమే నా ప్రధాన లక్ష్యమని మున్సిపాలిటీ 3 వ వార్డు కౌన్సిలర్ మర్రి అరుణ కుమారి అన్నారు. వార్డు పరిధిలోని ఇందిరా నగర్ వెళ్లే దారిలో ఓ ఇంటి పైభాగం మీదుగా వెళ్లుతున్న విద్యుత్ తీగలు, రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం తో ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారనే విషయాన్ని తన ద్రుష్టి కి వచ్చిందని, తక్షణమే పరిష్కరించాలని సంబందించిన అధికారులకు ఆదేశించారు. దీంతో శనివారం రోడ్డుపై ఉన్న స్థాంభం తొలగించారు. ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని గౌరవిస్తూ, కౌన్సిలర్‌గా ఎన్నికైన 48 గంటల్లోనే సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వెంటనే చర్యలు తీసుకుని, ప్రమాదకర పరిస్థితిని తొలగించి నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయించాని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం, వార్డు అభివృద్ధి, ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తూ, మీ అందరి ఆశీస్సులతో మరింత సేవ చేసేందుకు కట్టుబడి ఉన్నన్ని ఆమె అన్నారు.

# మూడో రోజు యజ్ఞవాటికలో హోమాలు, అభిషేకాలు

**జిన్నారం మేజర్ న్యూస్:**
జిన్నారం మున్సిపల్ కేంద్ర శివారులోని తాంబేలు గుట్టపై నూతనంగా నిర్మించిన జీవన జ్యోతిర్లింగ శివాలయంలో విగ్రహ ప్రతిష్టాపన పూజలు మూడో రోజుకు చేరుకున్నాయి. మూడో రోజు యజ్ఞవాటికలో పలు జంటల చేత అర్చక బృందం వేద మంత్రాలతో హోమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులతో అభిషేక పూజలు చేశారు. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గుట్టపై ఉత్సవాలు ఆధ్యాత్మికతకు నెలవుగా మారాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, శివ స్వాములు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.